స్టడీ మెటీరియల్ పంపిణీ

ఎదులాపురం, జూలై 20 : డాక్టర్ బీఎన్ రావు ఫౌండేషన్, న్యాయవాది గండ్ర మోహన్ రావు సౌజన్యంతో ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష రూపాయల విలువగల జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు 200 మంది, లైబ్రరీ, స్టడీ హాల్ విద్యార్థులకు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీబీసీడీవో రాజలింగు, రిటైర్డ్ ప్రొఫెసర్ సల్ల విజయ్ బాబు, బీసీ సంఘం అధ్యక్షుడు దత్తు, ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పరామర్శ

దస్తురాబాద్, జూలై 20 : మండలంలోని భూత్కూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సిరిపురం మహేశ్ అనారోగ్యానికి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ శనివారం పరామర్శించారు. ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన బరిగెల వెంకటేశ్ ఘన దేశంలో మృతి చెందగా కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట నాయకులు మహిళా మండలాధ్యక్షురాలు జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య, భూక్య రాజు నాయక్, ఎండపెల్లి గంగన్న, దాసరి సుధాకర్, బొమ్మెన గోపి, తిరుపతి, విజయ్ కుమార్, నన్న రాజు ఉన్నారు.

సీపీఐ మండల కమిటీ ఎన్నిక

ఇచ్చోడ(సిరికొండ), జూలై 20 : సిరికొండలో శనివారం సీపీఐ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ తెలిపారు. మండల కన్వీనర్‌గా మహబూబ్ ఖాన్, కో కన్వీనర్‌గా బొడ్డు నవనీత, స్వర్ణ, సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలు, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పోరాడాలన్నారు. అనంతరం ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కార్యదర్శి గోవర్ధన్, కుంటల రాము, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గోదావరి పాల్గొన్నారు.

వృద్ధురాలికి అంత్యక్రియలు

ఎదులపురం, జూలై 20 : ఆదిలాబాద్‌లో కుష్టు వ్యాధితో మృతి చెందిన ఓ వృద్ధురాలి అంత్యక్రియలు చేసి స్వచ్ఛంద సంస్థలు మానవత్వాన్ని చాటుకున్నారు. లెప్రసీ కాలనీలో ఉంటున్న కనకే లక్ష్మీబాయి(60) భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. శుక్రవారం రాత్రి మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలు చేయడానికి కుమారుడికి స్తోమత లేకపోవడంతో ఈ విషయాన్ని కాలనీవాసులు మానవసేవే మాధవసేవ సమితి సభ్యులకు సమాచారం అందించారు. శనివారం భారీ వర్షంలో వృద్ధురాలికి తిర్పెల్లి శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. దహన సంస్కారాలకు రూ.10వేలు సంస్థ నిర్వాహకులు బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇక్కడ సమితి సభ్యులు శ్రీపత్‌వార్ శ్రీనివాస్, ఆదిలాబాద్ స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ దేవీదాస్, నర్సింగ్, మహేశ్, సంజీవ్, నాందేవ్, దేవ్‌సింగ్, నర్సింహులు ఉన్నారు

ఎడతెరిపిలేని వర్షం

పెంబి: అలుగు దుంకుతున్న చెక్‌డ్యాం

బైంసా: రోడ్డుపై పడిన చెట్టు

- రెండు రోజులుగా కురుస్తున్న వర్షం
- జలకళ సంతరించుకున్న చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు

దస్తురాబాద్,జూలై 20 : గత రెండు రోజులు నుంచి మండలంలోఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. శిథిలావస్థలో ఉండే ఇండ్ల నుంచి బయటకు రావాలన్నారు.

పెంబి, జూలై 20: మండలంలో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు జలకల సంతరించుకున్నాయి. మెరునిపరుపు చెక్‌డ్యాం అలుగుదుంకింది. చెరువులు, కుంటలు నిండుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బోథ్, జూలై 20 : మండలంలో వాగులు వంకల్లో నీటి ప్రవాహం పెరిగింది. లోతట్టు ప్రాంతాల్లోని భూముల్లో నీరు నిలిచింది. దీంతో పత్తి, సోయా, కంది పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. చేలల్లో కలుపుతీత, మందుల పిచికారీ, ఎరువులు వేయడం వంటి పనులు నిలిచిపోయాయి.

భీంపూర్, జూలై 20: భీంపూర్ మండలంలో వాగులు, వంకలతో పెన్‌గంగలో ప్రవాహం కనిపించింది. వర్షాలతో ఆదిలాబాద్– కరంజి(టీ) రూట్‌లో బస్సులు ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

నార్నూర్, జూలై 20 : భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ జాడి రాజలింగం అన్నారు. ఎంపీడీవో జవహర్‌తో కలిసి మలంగి గ్రామ పంచాయతీ పరిధిలోని బారిక్‌రావ్‌గూడ ఒర్రెను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో వాగులు,కాలువలు,ఒర్రెలు దాటేందుకు సాహసం చేయవద్దన్నారు. అత్యవసర సమయంలోనే బయటకు రావాలన్నారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బైంసా, జూలై, 20 : బైంసాలో గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరడంతో 355.80 మీటర్లకు నీటి మట్టం చేరుకుంది. పట్టణంలో ప్రధాన రహదారుల్లో, రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలో సంగీత మొబైల్ షాపు ఎదుట చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి చెట్టును తొలగించారు.

అప్రమత్తంగా ఉండాలి

సోన్, జూలై 20: విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోన్ మండలంలోని పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోన్ ఎస్ఐ గోపి అన్నారు. గోదావరి నది ప్రవాహం ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు, చేపలు పట్టేందుకు వెళ్లే జాలర్లు వెళ్లరాదని, లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు జరిగిన తమకు తెలియజేయాలని కోరారు.

నార్నూర్: బారిక్‌రావ్ గూడ సమీపంలోని ఒర్రెను పరిశీలిస్తున్న అధికారులు

మండలానికి రావాలంటే వాగు దాటాల్సిందే..

మామిడిగూడ(జీ), జైత్రంతండా, జెండాగూడ, చిత్తబట్ట, శివగూడ, గోపాల్‌పూర్ గ్రామాలకు చెందిన ప్రజలు ఏ పనులకైనా మండల కేంద్రానికి వెళ్లాలంటే వాగును దాటాల్సిన దుస్థితి ఏర్పడింది. శనివారం మామిడిగూడ(జీ) గ్రామానికి చెందిన ప్రజలు నిత్యావసర సరుకులతోపాటు ఇతర పనుల నిమిత్తం గ్రామానికి అడ్డుగా ఉన్న వాగును దాటి వెళ్లారు. చేతిలో కర్రలు పట్టుకుని వాగును అతికష్టంపై దాటామని గ్రామస్తులు పేర్కొన్నారు.

- ఇంద్రవెల్లి, జూలై 20

సీడీపీవోను విధుల నుంచి తొలగించాలి

దస్తురాబాద్, జూలై 20 : ఖానాపూర్ సెక్టార్‌లోని ఐసీడీఎస్ సీడీపీవోను విధుల నుంచి తొలగించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. శనివారం దస్తురాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నేటికి నెల 15 రోజులు అవుతున్న ఇప్పటికి, అవినీతి అధికారి ఖానాపూర్ ఐసీడీఎస్ సీడీపీవో పైన చర్య తీసుకోలేదు అని పేర్కొన్నారు. ఖానాపూర్ ఐసీడీఎస్ సీడీపీవో అవినీతికి మారుపేరుగా మారిందని ఆరోపించారు. సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఐసీడీఎస్ సీడీపీవో అవినీతిపై ఆధారాలతో సహ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ అంగన్‌వాడీ టీచర్ రాణి, రాజన్న పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

ముథోల్, జూలై 20: 28 జూన్ 2024 లోపు పట్టాపాస్‌బుక్ పొందిన రైతులు రైతు బీమాకు నమోదు చేసుకోవాలని ఏవో భాస్కర్ సూచించారు. బీమాకు పట్టాపాస్‌బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ జత చేయాలన్నారు. చివరి తేదీ ఆగస్టు 5 అని తెలిపారు. అలాగే రుణమాఫీపైన సందేహాలు ఉన్న రైతులు మండల వ్యవసాయాధికారిని సంప్రదించి రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

రుణమాఫీపై ఫిర్యాదుల విభాగం

సోన్, జూలై 20: సోన్‌లోని రైతు వేదికలో రుణమాఫీపై ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేశామని మండల వ్యవసాయశాఖ అధికారి వసంత్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. రుణమాఫీపై ఎటువంటి సందేహాలున్నా రైతులు ప్రతిరోజూ ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఉట్నూర్, జూలై 20: నియోజకవర్గంలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజలకు రోడ్డు సౌకర్యం, నీటి సౌకర్యం, డ్రైనేజీ, భూమి సమస్యలు పరిష్కరించాలని, ఏజెన్సీలో మెగా డీఎస్సీ నిర్వహించాలని, పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, కొన్ని ప్రాంతాల్లో రాత్రులు బస్ సౌకర్యం కల్పించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రైతు సేవలో సహకార సంఘం

దిలావరపూర్, జూలై 20: రైతుల సేవలో రైతు సేవ బన్సపల్లి సహకార సంఘం పని చేస్తుందని ఆ సంఘం చైర్మన్ పీవీ రమణరెడ్డి అన్నారు. శనివారం సహకార సంఘంలో రైతు రుణమాఫీ పొందిన రైతుల వివరాలను ఆయన వివరించారు. తమ సంఘం పరిధిలో రూ. లక్షలోపు 193 మంది రైతులకు గాను రూ.84,19,774 రుణ మాఫీ జరిగిందని తెలిపారు. తిరిగి వీరందరు మళ్లి బ్యాంకులో రుణం పొందేందుకు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, కంప్యూటర్ పహాణీ, 1బీ, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు రెండు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, పట్టదారు పాస్‌పుస్తకం తీసుకొని తమ సహకార సంఘంలో రుణం కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరిశీలించిన అనంతరం రైతు బ్యాంక్ ఖాతలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. దీనిని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్‌ను కలిగి ఉండాలి

సోన్, జూలై 20: వాహనం నడిపే ప్రతి వాహనదారుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. శనివారం నిర్మల్ మండలం చిట్యాల్ గ్రామంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చిట్యాల్‌లో ఎక్కువశాతం మంది ప్రజలకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్‌లపై అవగాహన లేనందున స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ లైసెన్స్‌లు ఇచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలోని 102 ద్విచక్రవాహనాలు, 3 ఆటోలు, ఒక కారు, టాటామ్యాజిక్, టెంపోను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐలు సాయికుమార్, శ్రీకాంత్, రాజేశ్వర్‌గౌడ్, ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అనస్థీషియా ఓటీ టెక్నీషియన్స్ దినోత్సవం

ఎదులాపురం, జూలై 20 : ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో శనివారం ప్రపంచ అనస్థీషియా ఓటీ సాంకేతిక నిపుణుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనస్థీషియా సీనియర్ వైద్యులు బండారి నరేందర్, హిమానీ, షెర్లిన్‌తో పాటు యూరాలజిస్ట్ కార్తీక్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. కార్యక్రమంలో అనస్థీషియా టెక్నీషియన్స్ జిల్లా అధ్యక్షుడు సునీల్ సభ్యులు వెంకటేశ్, ప్రశాంత్, షఫీ, సాధన, మనీషా పాల్గొన్నారు.

పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో వస్తువుల వేలం

ఎదులాపురం, జూలై 20 : పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఈ నెల 30వ తేదీన వస్తువుల వేలం వేయనున్నట్లు ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సర్వీస్‌లో లేని కంప్యూటర్స్, ప్రింటర్స్, కిట్ ఆర్టికల్స్, పాత టెంట్లు, ఇనుప సామగ్రి, స్టోర్ వస్తువులను విక్రయించేందుకు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల కొనుగోలుదారులు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని ఏఆర్‌హెడ్‌క్వార్టర్స్‌కు ఆధార్ కార్డుతో సంప్రదించాలన్నారు ఇతర సమాచారం కోసం ఆర్ఐ ఏ నవీన్ 8712659933 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ముందస్తు గురుపౌర్ణమి వేడుకలు


ముథోల్: పూజలు చేస్తున్న విద్యార్థులు

ముథోల్, జూలై 20 : ముథోల్‌లోని రబీంద్ర పాఠశాలలో శనివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వ్యాస మహర్షి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలను చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయినాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోథ్: మాట్లాడుతున్న పచ్చిపాల సంతోష్

బోథ్, జూలై 20 : మండలకేంద్రంలోని వేదం పాఠశాలలో శనివారం ముందస్తు గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయులు రమేశ్ బాబు హాజరయ్యారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పచ్చిపాల సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోథ్, జూలై 20 : బోథ్‌లోని సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో గురు పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కొండ రాజేంద్రగౌడ్ గురుపౌర్ణమి విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఉదారత్వం

కుంటాల, జూలై 20 : కొన్నేళ్లుగా పని చేసి ఆ పాఠశాలలో ఏర్పడిన అనుబంధానికి గుర్తుగా బదిలీపై వెళ్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు సాయం అందించారు. మెదన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఈరవత్రి నరేశ్ కుమార్, ఉపాధ్యాయులు గడ్డం రవీందర్, రాస జగదీశ్వర్ బదిలీ కాగా, శనివారం వారు రూ. 20వేలు, ఒక మైక్ సెట్ తాము పని చేసిన పాఠశాలకు విరాళంగా అందజేసి ఉదారత్వం చాటుకున్నారు. దీంతో గ్రామస్తులు వారిని, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయ సన్మానం చేసి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రకాంత్ పటేల్, ఏపీపీసీ చైర్‌పర్సన్ భోజాబాయి, రామారావు పటేల్, గోపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, SHARIEF SHEK (Old name) S/o. SHAIK KHAJA MIYA R/o. H.No. 4-6-510/203, Sundaraiah Nagar, Adilabad is here by declare that hence forth be known as **"SHAIK SHAREEF"** (New name) as per my all Related documents, Hence declared

CHANGE OF NAME
I, JAVID (Old Name) S/o. SHAIK SHAREEF R/o. H.No.4-6-510/203, Sundaraiah Nagar, Adilabad is here by declare that I shall known as **"SHAIK JAVEED"** (New name) as per my Related documents, holding Passport No. K9187635 Dt.05.04. 2013 to 04.04.2023, issued at Hyderabad, Hence declared.

PASSPORT MISSING
I, BARKAM SUMAN S/o BARKAM RAJALINGU.R/o.Vill: Ponkal,Mdl: Mamada, Dist : Nirmal, T.S. I lost my Passport bearing No: **R 3134612** While Traveling by bike From Ponkal to Mamada On 23-04-2024 if any body found Contact: **95154 71741.**

OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

రుణమాఫీ పథకంలో గందరగోళం

మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఎదులాపురం, జూలై 20 : ఎన్నికల సమయంలో ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకం అమలులో రైతులకు గందరగోళానికి సృష్టిస్తున్నదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొందరికి రుణమాఫీ జరిగింది మిగతా వారి సంగతేమిటి అని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ పథకాన్ని తాము స్వాగతిస్తున్నప్పటికీ, పలుచోట్ల అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు. వెంటనే అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్, వ్యవసాయ, మండల కార్యాలయాల్లో హెల్ప్ లైన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి రైతుల అనుమానాలు తీర్చాలన్నారు. సమావేశంలో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దయాకర్, బీజేపీ నాయకులు ఆదినాద్,ఆకుల ప్రవీణ్, మయూరి చంద్ర, దినేశ్ మాటోలియా,. కృష్ణ యాదవ్, రాజేశ్ ,శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాసర ఆలయ ఈవో బదిలీ

బాసర, జూలై 20 : బాసర ఆలయ ఈవోగా పని చేస్తున్న విజయరామారావు నిజామాబాద్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. గతంలో ఆదిలాబాద్ అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేసిన విజయరామారావును బాసర ఈవోగా గత ప్రభుత్వం నియమించింది. అదే విధంగా బాసర ఆలయ ఈవోగా అదనపు బాధ్యతలను కూడా ఆయనకే అప్పగించారు.

నిర్మాణ పనులు పరిశీలన

ఎదులాపురం, జూలై 20 : పట్టణంలోని ఐటీఐ సెంటర్‌లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లో చేపడుతున్న పనులను శనివారం కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతదితర వాటి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణ పనులను నవంబర్ లోగా పూర్తి చేయాలని అదేశించారు. కొత్తగా నిర్మిస్తున్న టెక్నాలజీ సెంటర్ లో కొత్తగా ఆరు కోర్సులు ప్రవేశపెట్టడం జరుగుతుందని, 6 కోర్సులకు గాను 122 సీట్లు, 12 యూనిట్లుగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఐటీఐ ఇనిస్టిట్యూట్ సందర్శించి కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్, కుట్టు మిషన్, స్టెనోగ్రాఫర్ గదులను , కోర్సుల వివరాలు, హాజరవుతున్న విద్యార్థుల రిజిస్టర్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఐటీఐ సూపరింటెండెంట్ అశోక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్, పౌల్ట్రీ కార్యక్రమాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను, పౌల్ట్రీల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్, పౌల్ట్రీలపై జిల్లా సమైఖ్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా మహిళలను ఐదు సంవత్సరాలలో ఒక కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకొని జిల్లాలోని మహిళలు లక్ష్యాలను అధిగమించి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. మైక్రో ఎంటర్ ప్రైజెస్ , మీ సేవ కేంద్రాలు, స్టిచింగ్, మహిళా శక్తి క్యాంటీన్ గురించి మహిళా సమైక్య సంఘాల సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పౌల్ట్రీ మదర్ యూనిట్ల వివరాలపై సమీక్షించారు. జిల్లా, మండల, గ్రామాల వారీగా మహిళా సమైక్య సంఘాల గ్రూపులను ఎక్కువగా ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు పారదర్శకంగా ఉండాలని ఆదిలాబాద్, ఉట్నూర్, ఇచ్చోడ, బోథ్‌లో ఏర్పాటు చేయాలని, అందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ సాయన్న, డీపీఎం, ఏపీఎం, మహిళా సమైక్య సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, జూలై 20 : విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి శనివారం నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భిణీ, బాలింతలు వివరాలతో కూడిన నివేదికను ఈ వారంలో సమర్పించాలని సీడీపీవో వనజ, సూపర్‌వైజర్ విజయలను ఆదేశించారు. కలెక్టర్ వెంట వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, డిప్యూటీ డాక్టర్ సాధన, డీఐవో వైసి.శ్రీనివాస్ ఉన్నారు.

కిరాణ దుకాణంలో చోరీ

కుభీర్, జూలై 20: సాంగ్వి గ్రామంలోని ముత్యపువార్ రాజేశ్‌కు చెందిన కిరాణ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి తాళం పగుల గొట్టి చోరీకి పాల్పడినట్లు ఏఎస్ఐ శివయ్య తెలిపారు. శనివారం ఉదయం దుకాణాన్ని తెరిచేందుకు వెళ్లగా తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూస్తే రూ.4వేల నగదు, 23వేల విలువ చేసే వస్తువులు దొంగిలించుకు పోయినట్లు ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికులిద్దరిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

వైన్స్ చోరీ దొంగ పట్టివేత

నర్సాపూర్(జీ), జూలై 20: మండల కేంద్రంలోని నీలిమ వైన్స్‌లో ఈ నెల 17వ తేదీన రాత్రి దొంగతనం జరిగిన విషయం విధితమే .దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని శనివారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాహనాల తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని విచారించగా బామ్నితండాకు చెందిన పవార్ లవకుశ్‌గా గుర్తించారు. నీలిమ వైన్స్‌లో ,లక్ష్మన్ గౌడ్ తెల్లకల్లు బట్టిలో డబ్బులను మందు బాటిల్స్‌ను తానే దొంగలించినట్టు ఒప్పుకున్నాడు. అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కోసం నిర్మల్ కోర్టుకు తరలించినట్టు ఎస్ఐ హన్మాండ్లు తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

లోకేశ్వరం, జూలై 20: మండలంలోని ఎడ్దూర్ శివారులో శనివారం పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని వారి వద్ద నుంచి 9,330 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అల్ఫోర్స్ పాఠశాలలో బోనాల జాతర, మెహందీ ఉత్సవ్

పోతురాజు, పలు వేషధారణలో విద్యార్థులు

బైంసా, జూలై 20 : పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం మెహందీ ఉత్సవ్, బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థులు పోతురాజుల వేషధారణలో నృత్యాలు ప్రదర్శించారు. అనంతరం అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంస్కృతీ సంప్రదాయాలకు పెట్టినిళ్లని అన్నారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

బైంసా, జూలై 20 : మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నిర్మల్ జిల్లా న్యాయమూర్తి కర్ణకుమార్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బైంసా న్యాయమూర్తి దేవేంద్రబాబు, బైంసా ఏఎస్పీ అవినాశ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీ శంకర్, సీఐ రాజారెడ్డి, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళనకు గురికావద్దు

తలమడుగు, జూలై 20 : రైతులకు రావాల్సిన నగదు కంటే తక్కువ నగదు సాంకేతిక లోపాల కారణాలతోనే జమ అవుతున్నదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని జిల్లా వ్యవసాయాధికారి డీ పుల్లయ్య తెలిపారు. శనివారం తలమడుగులోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రను సందర్శించి బ్యాంక్ మేనేజర్, రైతులతో మాట్లాడారు. బ్యాంకుకు సంబంధించిన ఐదు బ్రాంచ్‌లలో ఫేస్–1లో జమ చేసి రైతుల వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్ ద్వారా ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. రుణమాఫీకి సంబంధించిన సమస్యలుంటే మండల ఏవో, ఏఈవోలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏవో మహేందర్, ఏఈవో సరిత, బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ ఉన్నారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

నిర్మల్ అర్బన్, జూలై 20 : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించకపోవడంతో వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులతో ఏర్పడిన ఖాళీలను వెంటనే నియమించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను సకాలంలో చెల్లించకపోవడంతో ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వెంకటేశ్వర్ రావు, లక్ష్మీనారాయణ, ఇంతియాజ్ హైమద్, డేవిడ్ గంగన్న, శివలింగయ్య పాల్గొన్నారు

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ


కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

ఇంద్రవెల్లి, జూలై 20: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ 16 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, ఆర్ఐ మెస్రం లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు మంజూరు చేయాలి

ఇంద్రవెల్లి మండలంలో దళితులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలు పరిష్కరించి, అభివృద్ధి పనులు మంజూరు చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, సభ్యులు శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులు సునీల్, రాజ్‌వర్ధన్, జితేందర్, శివాజీ, ప్రతాప్ వాగ్మారే ఉన్నారు.

భార్య ఇంటికి రావడం లేదని ఆత్మహత్య

కడెం, జూలై 20 : భార్య ఇంటికి రావడం లేదని మనస్తాపం చెంది గుర్తు తెలియని మందు తాగి మృతి చెందిన ఘటన కడెం మండలంలోని పాండ్వాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణాసాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పాండ్వాపూర్ గ్రామానికి చెందిన కోటె కిరణ్(28) ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం 2.20 గంటల సమయంలో భార్య మానుషతో మనస్పర్థాలు రావడం జరిగింది. అట్టి విషయంలో భార్య ఇంటికి రావడం లేదని కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం చెంది క్షణికావేశంలో పురుగుల మందును తాగాడు. కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం 9.30 గంటలకు మృతి చెందాడు. తండ్రి రమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుతూరు ఉన్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానలో కిరణ్ పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.